
## వంశపారంపర్య క్యాన్సర్ల ఊపిరితిత్తుల పెరుగుదల ముందస్తు పరీక్షలు

**మేనేజర్ పరమేష్ డా. హరీష్ కాంచర్ల**

**నల్గొండ జిల్లా 24 ఏప్రిల్ (వుదయం ప్రతినిధి):**




నల్గొండ పట్టణ కేంద్రంలో ధూమపానం చేయని వారిలో, యువతలో కూడా ఊపిరితిత్తుల క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని, వంశపారంపర్య క్యాన్సర్లు కూడా ఆందోళన కలిగిస్తున్నాయని సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ నిపుణులు తెలిపారు. జీవనశైలి మార్పులు, పర్యావరణ కారకాలు, జన్యు ఉత్పరివర్తనలు దీనికి ప్రధాన కారణాలు. వంటి అధునాతన పరీక్షలతో జన్యు ఉత్పరివర్తనలను ముందుగానే గుర్తించవచ్చు. లిక్విడ్ బయాప్సీ అనే సాధారణ రక్త పరీక్షతో ప్రమాదం ఉన్న కుటుంబ సభ్యులకు కూడా ముందస్తు స్క్రీనింగ్ సాధ్యమవుతుందిటార్గెటెడ్ థెరపీ, ఇమ్యునోథెరపీ వంటి చికిత్సలు మనుగడ రేటును, జీవన నాణ్యతను మెరుగుపరుస్తున్నాయి డా. హరీష్ కాంచర్ల, కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్, యశోద హాస్పిటల్స్ మాట్లాడుతూ యువత, ధూమపానం చేయని వారిలో కూడా కేసులు పెరుగుతున్నాయి. అధునాతన పరీక్షలు, చికిత్సలతో వ్యక్తిగతీకరించిన వైద్యం అందించగలుగుతున్నాం. లక్షణాలు రాకముందే స్క్రీనింగ్ చేయడం వల్ల ఫలితాలు మెరుగవుతాయి" అని అన్నారు క్యాన్సర్ కుటుంబ చరిత్ర ఉన్నవారు జన్యు సలహా, సకాల స్క్రీనింగ్ చేయించుకోవాలని యశోద హాస్పిటల్స్ సూచిస్తోంది 3 దశాబ్దాలుగా నాణ్యమైన వైద్యసేవలు.సోమాజిగూడ, సికింద్రా బాద్, మలక్‌పేట్, హైటెక్ సిటీలలో 4000 పడకలతో 4 ఆసుపత్రులు. అత్యాధునిక సాంకేతికత, నిపుణులతో సరసమైన ఖర్చులో ప్రపంచ స్థాయి వైద్యం అందుబాటులో ఉందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సోమాజిగూడ యశోద హాస్పిటల్ మేనేజర్ పరమేష్ డాక్టర్ హరీష్ కంచర్ల వినోద్ తదితరులు పాల్గొన్నారు

## కొత్త కోర్సులు లేక కళతప్పిన కళాశాల

**అంధకారంలో చండూరు పరిసర ప్రాంత విద్యార్థుల భవిత**

**చండూరు, ఏప్రిల్ 23 (వుదయం):**




స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతన సాంకేతిక విద్యా కోర్సులు లేక విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఏళ్ల తరబడి ఈ కోర్సులు అందుబాటులో లేకపోవడంతో, ఇంటర్ తర్వాత ఉన్నత చదువుల కోసం ఇతర పట్టణాలకు వలస వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. *ఆర్థిక భారంతో చదువుకు స్వస్తి.2008లో నాలుగు కోర్సులతో ప్రారంభమైన ఈ కళాశాల, కాలక్రమేణా విస్తరించాల్సింది పోయి కోర్సులు తగ్గుతూ రావడం విచారకరమని అంటున్నారు. ప్రారంభమై పుష్కర కాలం దాటిన కొత్త గ్రూపులు లేకపోవడంతో విద్యార్థులు తప్పనిసరి పరిస్థితుల్లో జిల్లా కేంద్రమైన నల్గొండతో పాటు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. దీంతో పేద, మధ్యతరగతి కుటుంబాలపై ప్రయాణ, ఇతర ఖర్చుల భారం తీవ్రమవుతోంది. దూర ప్రాంతాలకు వెళ్లే స్తోమత లేని కొందరు విద్యార్థులు ఏకంగా చదువునే మధ్యలో ఆపేస్తున్నారు. కంప్యూటర్ సైన్స్, ఏఐ, బయోటెక్నాలజీ, జర్నలిజం, టూరిజం, ఫుడ్ టెక్నాలజీ వంటి గ్రూపులకు ఏటేటా డిమాండ్ పెరుగుతున్నా స్థానికంగా ఆ సదుపాయం లేకపోవడం విద్యార్థుల పాలిట శాపంగా మారింది.

ప్రజాప్రతినిధులు చొరవ చూపాలి*

కనీసం ఈ విద్యాసంవత్సరమైనా కళాశాలలో కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్, జర్నలిజం, బీబీఏ గ్రూపులను ప్రారంభించాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మహాత్మా గాంధీ యూనివర్సిటీ (ఎంజీయూ) అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని వెంటనే అనుమతులు మంజూరు చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇదే విషయంపై స్థానిక మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యను ఇప్పటికే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే సానుకూల నిర్ణయం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి నూతన గ్రూపులను మంజూరు చేస్తే చండూరు పరిసర ప్రాంతాల పేద విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**పెను ప్రమాదంలో పల్లె విద్యార్థుల భవిత - బోయపల్లి రమేష్ గౌడ్ ***

కొత్త కోర్సులు, కనీస వసతులు లేకపోవడంతో ప్రభుత్వ కళాశాలలు పూర్తిగా కళతప్పుతున్నాయి. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధి అవకాశాలు కల్పించే ఆధునిక కోర్సులను ప్రవేశపెట్టకపోవడం, కనీస మౌలిక సదుపాయాలు కొరవడటంతో విద్యార్థులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. సరైన తరగతి గదులు, ప్రయోగశాలలు, డిజిటల్ వసతులు లేకపోవడంతో గత్యంతరం లేక విద్యార్థులు ప్రైవేట్ కళాశాలల వైపు లేదా ఇతర ప్రాంతాలకు వలస బాట పడుతున్నారు. వేలాది రూపాయల ఫీజులు చెల్లించలేక కేవలం ప్రభుత్వ కళాశాలలనే నమ్ముకున్న నిరుపేద, గ్రామీణ విద్యార్థుల పాలిట ఈ పరిస్థితి పెను శాపంగా మారింది. ప్రభుత్వం మరియు ఉన్నత విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి కళాశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరచడంతో పాటు, భవిష్యత్తుకు ఉపయోగపడే నూతన కోర్సులను వెంటనే ప్రవేశపెట్టాలని, లేనిపక్షంలో పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని మాజీ బిఆర్ఎస్వి నాయకుడు బోయపల్లి రమేష్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు.

## బీసీ హాస్టల్లో విద్యార్థి తల్లిదండ్రులతో సమావేశం



**సత్తుపల్లి ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి):**

ఖమ్మం జిల్లా వేంసూరు మండలం వెంకటాపురం బీసీ హాస్టల్లో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సంక్షేమ వారంలో భాగంగా .ఖమ్మం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జి జ్యోతి ఆదేశాల మేరకు . కల్లూరు ఏబీసీడీఓ గ్రేసమ్మ ఆధ్వర్యంలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ డబ్ల్యు ఓ కృష్ణ కిరణ్ విద్యార్థులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అందజేస్తున్న సౌకర్యాలు సదుపాయాల గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు.

వివిధ రంగాల్లో ప్రతిభను కనబరిచిన విద్యార్థులచే వారి తల్లిదండ్రులకు పాదాభిషేకం చేయించి తల్లిదండ్రులకు సన్మానించారు. కార్యక్రమంలో వెంకటాపురం ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బీసీ హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం

**నల్గొండ జిల్లా 24 ఏప్రిల్ (వుదయం ప్రతినిధి):**




నల్లగొండ బీఆర్ఎస్ కార్యాలయంలో కీలక ప్రెస్ మీట్ నిర్వహించికాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసిందని బీఆర్ఎస్ ఆరోపణహైకోర్టు తీర్పు కాంగ్రెస్, బీజేపీ నేతలకు చెంపపెట్టు లాంటిదని రవీంద్ర కుమార్ వ్యాఖ్య పీసీ ఘోష్ కమిషన్ రాజకీయ దురుద్దేశంతోనే ఏర్పాటు చేశారని విమర్శకాళేశ్వరం కూలిపోయిందన్న ప్రచారం పూర్తిగా అబద్ధమని నేతల స్పష్టంమెడిగడ్డ మరమ్మతులను కావాలనే అడ్డుకున్నారని ప్రభుత్వంపై ఆరోపణసీఎం, మంత్రివర్గం ఏపీ ప్రయోజనాల కోసం పనిచేస్తోందని సంచలన వ్యాఖ్యలుపాలమూరురంగారెడ్డి ప్రాజెక్టులో డిండి లిఫ్ట్‌కు నష్టం జరుగుతోందని ఆందోళనఉత్తమ్ కుమార్ రెడ్డి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్కాంగ్రెస్ హామీలు మరిచి డైవర్షన్ రాజకీయాలు చేస్తోందని మండిపాటురైతులకు పంట కొనుగోళ్లు లేవు, యూరియా లేదు, కరెంట్ లేదు అంటూ విమర్శలుధాన్యం కొనుగోలు కేంద్రాలను రేపటి నుంచి సందర్శిస్తామని బీఆర్ఎస్ ప్రకటనఅవసరమైతే కలెక్టరేట్ ముట్టడి ఉద్యమానికి సిద్ధమని హెచ్చరికఆర్టీసీ కార్మికుల సమ్మెకు పూర్తి మద్దతు ప్రకటించిన బీఆర్ఎస్ నేతలు జిల్లా అధ్యక్షుడు రవీంద్ర కుమార్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, బండ నరేందర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యేలూ చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, కంచర్ల భూపాల్ రెడ్డి, నోముల భగత్ కుమార్, కార్పొరేటర్లు పార్టీ నేతలు పాల్గొన్నారు

## సందుల్లో పందులు ..నిద్రలో అధికారులు రోగాల ముప్పులో పురవాసులు



**చండూరు, ఏప్రిల్ 23 (వుదయం):**

చండూరు మున్సిపాలిటీలో పందుల బెడద కేవలం పారిశుధ్య సమస్య కాదు, అది అధికారుల ఘోర వైఫల్యానికి నిలువెత్తు నిదర్శనంగా మారింది. పట్టణంలోని దాదాపు 10 వార్డుల్లో పందులు గుంపులుగా స్వైరవిహారం చేస్తుండగా మున్సిపల్ యంత్రాంగం ప్రేక్షకపాత్రకే పరిమితమైంది. అస్తవ్యస్తమైన చెత్త నిర్వహణే ఈ పందుల సంచారానికి ప్రధాన కేంద్రంగా మారిందని క్షేత్రస్థాయి పరిశీలనలో తేలింది. అధికారుల నిర్లక్ష్యం ఇప్పుడు ప్రజల ప్రాణాలకు ముప్పుగా పరిణమించింది. రోగకారక పందుల వల్ల డెంగ్యూ, మలేరియా, మెదడువాపు వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలే ప్రమాదం తీవ్రంగా ఉంది. మరోవైపు రాత్రివేళల్లో ఇవి రోడ్లపైకి వస్తుండటంతో వాహనదారులు సైతం ప్రమాదాల బారిన పడుతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నా పట్టించుకోని మున్సిపల్ అధికారులు ఇకనైనా నిద్ర వీడాలని, పందులను తక్షణమే పట్టణం బయటకు తరలించి పటిష్టమైన చెత్త నిర్వహణ చేపట్టాలని ప్రజలు తీవ్రస్థాయిలో డిమాండ్ చేస్తున్నారు.

## చండూరులో చలివేంద్రం ప్రారంభం




**పక్షులు, జంతువుల కోసం నీటి తొట్టెల ఏర్పాటు**

**చండూరు, ఏప్రిల్ 23 (వుదయం):**

వేసవి కాలం దృష్ట్యా పెరుగుతున్న ఎండల తీవ్రతను పరిగణనలోకి తీసుకుని, ప్రజల దాహార్తిని తీర్చేందుకు చండూరు మున్సిపాలిటీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. గురువారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన ఉచిత చలివేంద్రాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ డా. కోడి శ్రీనివాసులు, కమిషనర్ ఎల్. మల్లేశం కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, ఎండల వల్ల ప్రజలు డీహైడ్రేషన్, హీట్ స్ట్రోక్ వంటి అనారోగ్య సమస్యలకు గురికాకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. మనుషులకే కాకుండా, మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లోని పక్షులు, జంతువుల దాహార్తిని తీర్చేందుకు వాటర్ ట్యాంకుల వద్ద ప్రత్యేకంగా నీటి తొట్టెలను (వాటర్ టబ్స్) ఏర్పాటు చేసినట్లు కమిషనర్ వెల్లడించారు.

ఎండలు ముదురుతున్న వేళ మూగజీవాలకు నీటి ఎద్దడి కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు బుషిపాక వాసు, జెల్ల ధనమ్మ శ్రీనివాసు, కోడి సుష్మ వెంకన్న, కోఆప్షన్ సభ్యులు షేక్ ఖలీల్, మొగుదాల సత్తమ్మ వెంకన్న, వార్డ్ ఆఫీసర్లు జి. శ్రీరాములు, బి. సాయిరాం, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ ఎం. అరవింద్ రెడ్డి, వాటర్ మెన్లు, బిల్ కలెక్టర్లు, ఎలక్ట్రీషియన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## లారీ డ్రైవర్ మిస్సింగ్

**కోదాడ, ఏప్రిల్ 23(వుదయం):**



కోదాడ మండల పరిధిలోని చిమిర్యాల గ్రామానికి చెందిన వేముల శ్రీనివాస్ తండ్రి: నరసింహ స్వామి, వయస్సు 44 సంవత్సరాలు, వృత్తి: లారీ డ్రైవర్) గల్లంతైన ఘటన వెలుగులోకి వచ్చింది. ఆయన కోదాడ పట్టణంలోని శ్రీ వీరాంజనేయ లారీ ట్రాన్స్‌పోర్ట్‌లో డ్రైవర్‌గా పనిచేస్తున్నారు.తేదీ 02.04.2026న ట్రాన్స్‌పోర్ట్‌కు చెందిన AP39WQ3627 నంబర్ గల లారీపై డ్యూటీకి వెళ్లిన శ్రీనివాస్ తిరిగి ఇంటికి చేరలేదు. కుటుంబ సభ్యులు 18.04.2026 వరకు వెతికినా ఆచూకీ లభించలేదు.దీంతో 19.04.2026న ఆయన కుమారుడు వేముల మణికుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోదాడ రూరల్ ఎస్ఐ సి.హెచ్. గోపాల్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఎవరైనా పై వ్యక్తి ఆచూకీ గురించి సమాచారం తెలిసినట్లయితే కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించవలసిందిగా పోలీసులు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభ అభినందనీయం




**- సర్పంచ్ వాకిటి లింగారెడ్డి**

**యాదాద్రి భువనగిరి / ఏప్రిల్ (వుదయం జిల్లా ప్రతినిధి):**

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరుస్తూ గురుకుల పాఠశాలల ప్రవేశ పరీక్షలో సీట్లు సాధించడం అభినందనీయమని చామపూర్ గ్రామ సర్పంచ్ వాకిటి లింగారెడ్డి అన్నారు. గురువారం మోటకొండూరు మండలంలోని చామపూర్ ప్రాథమిక పాఠశాలలో సీట్లు సాధించిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఏడాది పాఠశాల నుండి 10 మంది విద్యార్థులు గురుకుల పాఠశాలలకు ఎంపికయ్యారు. వీరికి సర్పంచ్ శాలువాలు కప్పి, స్వీట్లు పంపిణీ చేసి అభినందించారు. 3, 4, 5 వ తరగతుల్లో అత్యుత్తమంగా ఎ గ్రేడ్ సాధించిన విద్యార్థులకు డిక్షనరీలను బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోనాల రమేష్ పాఠశాల కమిటీ చైర్మన్ బండారి జయమ్మ, గ్రామ కార్యదర్శి అవనిత, ఉప సర్పంచ్ తిరుమల్, వార్డు సభ్యులు కొమురయ్య, పరమేశ్వరి, ఉపాధ్యాయులు ఎం. నాగరాజు, ఎ. మణెమ్మతో పాటు తల్లిదండ్రులు శ్రీలత, రాములు, లత, నవనీత, గణేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి మాత జయంతికి అధికారిక గుర్తింపు తెలంగాణ ప్రభుత్వ నిర్ణయంపై ఆర్యవైశ్యుల హర్షం

**మధిర ఏప్రిల్ 23, వుదయం ప్రతినిధి:**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని అధికారికంగా నిర్వహించేందుకు జీవో (G.O) జారీ చేయడం పట్ల ఆర్యవైశ్యులు హర్షం వ్యక్తం చేశారు.వాసవి మాత జయంతిని రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో అధికారికంగా గుర్తించడం వల్ల భక్తుల విశ్వాసానికి గౌరవం దక్కిందని, ఇది ఆర్యవైశ్య సమాజానికి గర్వకారణమని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ గుప్త మాట్లాడుతూ వాసవి మాత బోధించిన ధర్మం, సేవ, త్యాగం భావనలు యువతకు ఆదర్శమని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రకమైనదని, భవిష్యత్తులో మరింత వైభవంగా జయంతి వేడుకలు నిర్వహించేందుకు ఇది ప్రోత్సాహకరమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ జీవో జారీ చేసినందుకు ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి, ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత గుప్తాకి ఆర్యవైశ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం అర్చకులు శ్రీనివాసులు శేషాచార్యులు,వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం అధ్యక్షులు పల్లపోతుప్రసాదరావు,మధిర పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వంగవీటి రాజశేఖర్, మధిర మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చారుగుండ్ల నరసింహమూర్తి,మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంత రావు,జిల్లా కాంగ్రెస్ నాయకులు దేవిశెట్టి రంగారావు, ఆర్యవైశ్య నాయకులు పుల్లఖండం సత్యనారాయణమూర్తి,వేముల ఆంజనేయులు, కాజా చక్రధరరావు, చలువాది కృష్ణమూర్తి ఆర్టీసీ రిటైర్డ్, నేరెళ్ల శ్రీనివాసరావు,చెడే రామకోటేశ్వరరావు, వేముల నవీన్ కుమార్,వేములలక్ష్మీనారాయణ,కొత్తూరు నరసింహారావు,వేముల శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## చండూరులో భగీరథ జయంతి వేడుకలు



**చండూరు, ఏప్రిల్ 23 (వుదయం) :**

సగర సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భగీరథ మహర్షి జయంతి వేడుకలను నల్గొండ జిల్లా చండూరులో గురువారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కేంద్రంలో సగర సంఘం పట్టణ అధ్యక్షుడు వడ్డేపల్లి భాస్కర్ సగర ఆధ్వర్యంలో భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భగీరథ మహర్షి సమాజానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఆయన చూపిన మార్గంలో నడుచుకుంటూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత ఆయన ఆదర్శాలను ఆచరించాలని సూచించారు.అలాగే మండలంలోని చామలపల్లి గ్రామంలో సగర సంఘం జిల్లా అధ్యక్షుడు నేర్లకంటి రవి సగర ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. జోగిగూడెం గ్రామంలో సంఘం సభ్యులు సమిష్టిగా కార్యక్రమం చేపట్టగా, పుల్లెంల గ్రామంలో కూడా భగీరథ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. పలు గ్రామాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో భగీరథ మహర్షి సేవలను స్మరించుకుంటూ ఆయన జీవితం యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో వడ్డేపల్లి సుబ్బయ్య సగర, గంట వెంకన్న సగర, కొలుగూరి రమేష్‌సగర, కల్లెట్ల రమేష్‌సగర, కల్లెట్ల శంకర్ సగర, కల్లెట్ల యాదయ్య సగర, గంట రమేష్ సగర, కక్కునూరి వెంకన్న సగర, కక్కునూరి పరమేష్ సగర, నేర్లకంటి యాలాద్రి సగర, గొల్లూరి వెంకటేశం సగర, ఉంగరాల వేమయ్య సగర, ఆలేటి జగన్ సగర, ఉంగరాల వెంకన్న సగర, దశరథ సగర, శ్రీను సగర, ఆలేటి యాదయ్య సగర, గంట రాములు సగర, గంట సాయి సగర, రమేష్ సగర, రాజు సగర, సత్తయ్య సగర, నవీన్ సగర, పెండ్యాల రాజు సగర తదితరులు, కుల సంఘం పెద్దలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ సమ్మెకు బొల్లం మల్లయ్య యాదవ్ మద్దతు

**కోదాడ ఏప్రిల్ 23(వుదయం)**



కోదాడ ఆర్టీసీ డిపో వద్ద సమ్మె చేస్తున్న కార్మికులకు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సంఘీభావం తెలిపారు. కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం హామీలు అమలు చేయకపోవడంతోనే సమ్మెకు దిగాల్సి వచ్చిందన్నారు. ఆర్టీసీ ప్రైవేటీకరణపై ఆందోళన వ్యక్తం చేస్తూ, బీఆర్ఎస్ పార్టీ కార్మికులకు పూర్తి మద్దతు ఇస్తుందని తెలిపారు.

## చేనేత కార్మికులకు మెగా వైద్య శిబిరం... 126 మందికి చికిత్స

**యాదాద్రి బువనగిరి జిల్లా ఏప్రిల్23(వుదయం):**




ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా చేనేత కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య మరియు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్య శిబిరం చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలో రెండవ రోజు విజయవంతంగా నిర్వహించబడింది.ఈ హెల్త్ క్యాంపులో తంగేడు పల్లి వైద్యాధికారి డా. కాటం రాజు ఆధ్వర్యంలో MLHPలు, సూపర్వైజర్లు, సిబ్బంది, అశా కార్యకర్తలు పాల్గొని రోగులకు వైద్య సేవలు అందించారు. మొత్తం 126 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స అందించారు. అందులో సాధారణ సమస్యలకు 43 మందికి, ఆర్థోపెడిక్ సమస్యలకు 30 మందికి, కంటి సమస్యలకు 53 మందికి పరీక్షలు చేసి అవసరమైన చికిత్స అందించారు. తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఉన్న 10 మందిని తదుపరి మెరుగైన చికిత్స కోసం భువనగిరి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి రిఫర్ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా చేనేత కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యులకు నాణ్యమైన వైద్య సేవలు చేరువయ్యాయని, గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను బలోపేతం చేయడంలో ఇలాంటి శిబిరాలు కీలకంగా నిలుస్తాయని అధికారులు పేర్కొన్నారు.

## బూర్గంపాడు పాఠశాలలపై డి.ఈ.ఓ. నాగలక్ష్మి తనిఖీ విద్యా ప్రమాణాల మెరుగుపై దృష్టి

**బూర్గంపాడు 23/4/26 వుదయం ప్రతినిధి**




డి.ఈ.ఓ. శ్రీమతి బి. నాగలక్ష్మి ఈ రోజు ఎం.పి.పి.ఎస్. బూర్గంపాడు2 మరియు కె.జి.బి.వి. బూర్గంపాడు పాఠశాలలను సందర్శించారు. పాఠశాలలలో విద్యా ప్రమాణాలు, సదుపాయాల పరిస్థితి, విద్యార్థుల అభ్యాస స్థాయి వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు.ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన పీ.టి.ఎం. సమావేశంలో పాల్గొని, విద్యార్థుల తల్లిదండ్రులతో ముచ్చటించారు. విద్యార్థుల ప్రగతి, హాజరు, విద్యా ప్రమాణాలపై అవగాహన కల్పిస్తూ, ప్రతి విద్యార్థి అభివృద్ధికి తల్లిదండ్రులు కూడా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రోగ్రెస్ రిపోర్టులను పంపిణీ చేశారు.

అనంతరం కె.జి.బి.వి. పాఠశాలను సందర్శించి తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్, వంటగది గది, భోజన ఏర్పాట్లు, మరుగుదొడ్ల పరిశుభ్రత వంటి అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, హాస్టల్ సదుపాయాలు, భద్రతా ప్రమాణాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.పాఠశాలలో మౌలిక వసతులు మరింత మెరుగుపరచాలని, విద్యార్థుల హాజరు శాతం పెంచాలని, బోధన విధానాలను ఆధునీకరించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే డిజిటల్ విద్యపై దృష్టి పెట్టి, కంప్యూటర్ల వినియోగాన్ని పెంచాలని ఆదేశించారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని, ఉపాధ్యాయులు వారిలో నైపుణ్యాలను వెలికి తీయడానికి కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సమర్థవంతంగా అమలు చేసి, విద్యార్థులకు మంచి భవిష్యత్తు కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం.ఇ.ఓ. ఎం. యదు సింహ రాజు, పి.ఎస్.హెచ్.ఎం. శేషగిరి రావు, ఎస్.ఓ. సుశీల, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అరోమా కేఫ్ రెస్టారెంట్ గొప్పగా ప్రారంభోత్సవం




**మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి**

**నల్గొండ జిల్లా వుదయం ప్రతినిధి ఏప్రిల్ 24**

నల్గొండ పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన అరోమా కేఫ్ రెస్టారెంట్ శివాజీ నగర్ ఎస్బిఐ బ్యాంక్ ముందు నేడు ప్రారంభించిన నలగొండ పట్టణ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో ఎంతో రుచికరమైన అరోమా కేఫ్ లో చికెన్ బిర్యానీ మటన్ బిర్యానీ ఫిష్ బిర్యానీ చైనీస్ ఫుడ్ ఫాస్ట్ ఫుడ్ రోటి అందుబాటులో ఉన్నాయని పట్టణ ప్రజలకు రుచికరమైన భోజనాలు సిద్ధం చేశారని తెలిపారు హోటల్ నిర్వాకులు లూర్వి యాదవ్ అరుణ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ హోటల్లో మంచి రుచికరమైన భోజనాలు ఆనంద వాతావరణంలో హోటల్ పరిశుభ్రత సర్వీస్ బాయ్స్ వినియోగదారులకు కావలసిన ప్రతి ఒక్క ఆహార పదార్థాలపై తక్కువ ధరలు మా హోటల్లో ఉన్నాయని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు నల్గొండ పట్టణ నగర డిప్యూటీ మేయర్ మహ్మద్ హమీద్ మాజీ మున్సిపల్ చైర్మన్ అబ్బ కొని రమేష్ గౌడ్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి కార్పొరేటర్లు యమ కవిత దయాకర్, అల్లి సుభాష్ కుటుంబ సభ్యులు స్నేహితులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థిని సత్కరించిన నాచారం

**జెడ్ పి హెచ్ ఎస్ ఉపాధ్యాయ సిబ్బంది**

**దమ్మపేట ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం జడ్.పి.హెచ్.ఎస్ నాచారం పూర్వ విద్యార్థిని, దేరంగుల నాగలక్ష్మ కు ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ లో 990మార్కులతో సత్తుపల్లి టౌన్ ఫస్ట్ వచ్చిన సందర్భంగా పాఠశాలలో జరిగిన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం లో పాఠశాల హెచ్ఎం & ఉపాధ్యాయులు క్యాష్ ₹10000 లను నాచారం సర్పంచ్ శ్రీమతి సిహెచ్. రమాదేవి మరియు ఉపసర్పంచ్ కే. శ్యామల మరియు అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ కే . నిర్మల, దమ్మపేట ఎంఈఓ జగపతి చేతుల మీదుగా అందజేసి శుభాకాంక్షలు తెలియ జేయుట జరిగింది. ఈ కార్యక్రమం విద్యార్థుల తల్లీ దండ్రులు, గ్రామస్తులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## సమాచారం హక్కు రక్షణ చట్టం 2005 నూతన మండల కమిటీ ఎన్నిక



చిలుకూరు ఏప్రిల్ 23: (వుదయం)

మండల కేంద్రంలో గురువారం సమాచార హక్కు రక్షణ చట్టం 2005 చిలుకూరు మండల నూతన కమిటీని కోదాడ నియోజకవర్గ ఇంచార్జ్ గడ్డం అంజి, కోదాడ మండల అధ్యక్షుడు అమరబోయిన వీరబాబు, బత్తుల శ్రీను,ఆధ్వర్యంలో నిర్వహించారు. చిలుకూరు మండల ఆర్టిఐ ప్రెసిడెంట్ నూకపంగు వినోద్ , వర్కింగ్ ప్రెసిడెంట్ కందుకూరి వంశీకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ మండవ వీరబాబు,జనరల్ సెక్రెటరీ మల్లెపంగు ఉపేందర్, జాయింట్ సెక్రెటరీ కందుకూరి కృష్ణమూర్తి, ఆర్గనైజర్ షేక్ మీరా, కో ఆర్గనైజర్ కోలా శ్రీను, కోఆర్డినేటర్ సిద్దెల రాజు, కోదాడ ఇన్చార్జి గడ్డం అంజి,వీరిని మండల నూతన కమిటీగా ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ. చిలుకూరు మండల సమాచార హక్కు రక్షణ చట్టం 2005 నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. కమిటీల ఏర్పాటుకు కృషి చేస్తున్న కోదాడ నియోజకవర్గ ఇంచార్జ్ గడ్డం అంజి ని ఈ సందర్భంగా వారు అభినందించారు. మండల కమిటీ ఆర్టిఐ బలోపేతానికి కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా మండల కమిటీకి పిలుపునిచ్చినారు. ఈ సందర్భంగా కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ గడ్డం అంజి మాట్లాడుతూ.. సూర్యాపేట జిల్లా సమాచార హక్కు రక్షణ చట్టం 2005 అధ్యక్షుడు డాక్టర్ నవీన్ తేజ ఆదేశాల మేరకు ఆయా మండల కమిటీలను ఏర్పాటు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. చిలుకూరు నూతన మండల కమిటీ సభ్యులకు ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. చిలుకూరు మండలంలో ఆర్టిఐ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చినారు.

